కోతుల నివారణకు దాతల సహకారం

భీమారం, డిసెంబర్ 4 : కోతుల నివారణకు దాతలు సహకారం అందించారు. భీమారం మండల కేంద్రంలో కోతుల సమస్య తీవ్రంగా ఉండడంతో స్థానిక యువకులు మంగళవారం రాత్రి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పోడెటి రవి, జర్పుల రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు గుడిమల్ల వెంకటమేస్త్రీ స్పందించి తమవంతుగా ఒక్కరు రూ.10 వేలు అందించారు. ఇక్కడ రాపెల్లి రాజన్న యాదవ్, రామల్ల రాజ్‌కుమార్, తువ్వ కుమార్, గాలిపల్లి కృష్ణ, సురేశ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, భరత్ రెడ్డి, బానోత్ విజయ్‌నాయక్, కొమ్ము శ్రీను తదితరులున్నారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

తాండూర్, డిసెంబర్ 4 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో యాదయ్య సూచించారు. మండలంలోని పాఠశాలల్లో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (నాస్) పరీక్షలను డీఈవో తాండూర్ ఎంఈవో మల్లేశంతో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లోనే విద్యార్థులకు ఎన్ఏఎస్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డీఈవో తెలిపారు. అనంతరం పాఠశాలలో రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పెంచికల్ పేట్, డిసెంబర్ 4 : అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూ.29 లక్షల కంపా నిధులతో నూతనంగా నిర్మించిన బొంబాయి గూడ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భవనాన్ని జిల్లా అటవీశాఖ అధికారి నిరాజ్ కుమార్ టిబ్రివాల్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో అనిల్ కుమార్, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, టీపీటీసీ మెంబర్ హర్షద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, నాయకులు రాజన్న, శంకర్ గౌడ్, తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

జైనూర్, డిసెంబర్ 4 : మండలంలోని ప్రభుత్వ కశాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జైనూర్ సీఐ రమేశ్ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, తదితర అంశాల పై విద్యార్థులకు వివరించారు. ఇక్కడ ఎస్ఐ సాగర్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

కాగజ్‌నగర్, డిసెంబర్ 4: కాగజ్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు పట్టణ సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం టీచర్స్ కాలనీకి చెందిన నాగేశ్వర్‌రావు శుభకార్యాయానికి రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లాడు. బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 12 తులాల బంగారం దోచికెళ్లినట్లు స్పష్టం చేశారు. క్లూస్ టీం ఆధారంగా ఆనవాల్లు సేకరించామని, దొంగను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

హిందువులపై దాడులకు నిరసన ర్యాలీ

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 4: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీలో కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు తిరుపతి యాదవ్, తులా మధుసూదన్, మున్నరాజా సిసోడియా, ఆశోక్ వర్ధన్, హిందూ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, డిసెంబర్ 4: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఇక్కడ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి శిక్షణ

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 4: కీటక జనిత, ఫైలేరియా వ్యాధులను గుర్తించడం కోసం నిర్వహించే సర్వేలో పాల్గొనే వైద్య సిబ్బందికి శిక్షణ ఇస్తునట్లు మంచిర్యాల జిల్లా వైద్యాధికారి హరీశ్ రాజ్ తెలిపారు. బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను డీఎంహెచ్‌వో ప్రారంభించి, మాట్లాడారు. జిల్లాలో 5400 రక్త నమూనాలు సేకరించడానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. జన్నారం, మందమర్రి, హాజీపూర్, జైపూర్, భీమిని, తాళ్లగురిజాల పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో రక్తపరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

8న కోలాం సేవా సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

కాసిపేట, డిసెంబర్ 4 : మంచిర్యాల జిల్లా కోలాం సేవా సంఘం జిల్లా కమిటీని ఈనెల 8న ఆదివారం బొక్కలగుట్టలో ఎన్నుకుంటామని జిల్లా కోలాం సేవా సంఘం నాయకులు ఆత్రం మహేశ్, సిడాం భీంరావు, టేకం రాజు, ఆత్రం మారు, సిడాం గంగారాం, కొడప అనంతరావు, ఆత్రం రాజు పేర్కొన్నారు. కోలాం జిల్లా కమిటీ ఎన్నికకు జిల్లాలోని కోలాం సంఘం నాయకులు, పెద్దలు, గ్రామ పటేళ్లు, యువతీ, యువకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కవి మాడిశెట్టి శ్రీనివాస్‌కు సన్మానం

కవి మాడిశెట్టి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కలెక్టర్

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 4: ఆసిఫాబాద్ డిపో ఆఫీస్ సూపరింటెండెంట్ కవి మాడిశెట్టి శ్రీనివాస్ రచించిన 'నువ్వు నేను గోదారి' కవితా సంపుటిని డిపో మేనేజర్ విశ్వనాథ్‌తో కలిసి బుధవారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.

వ్యవసాయాధికారుల నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రాష్ట్ర నాయకులు

హాజీపూర్, డిసెంబర్ 4 : జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం నూతన కార్యవర్గాని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బెల్లంపల్లి ఏవో సుద్దాల ప్రేమ్‌కుమార్, జనరల్ సెక్రెటరీగా చెన్నూర్ ఏడీఏ బానోతు ప్రసాద్, కోశాధికారిగా మందమర్రి ఏవో కిరణ్మయి, సెంట్రల్ ఈసీ సభ్యులుగా మంచిర్యాల ఏవో మహేందర్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సల్మాన్ నాయక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అంజిత్, రాష్ట్ర పబ్లిసిటీ సెక్రెటరీగా ఏడీఏ అనిల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

- ఆరు గ్యారెంటీలపై నిలదీస్తారని పోలీస్‌స్టేషన్లలో నిర్భంధం
- అరెస్ట్‌లను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లా పర్యటన సందర్భంగా బుధవారం ఉదయం నుంచే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలతో కలిసి ఎక్కడ నిలదీస్తారనే అనే భయంతోనే అరెస్టు చేసినట్లు నేతలు తెలిపారు. ప్రజల వాక్ స్వాతంత్ర్యం లేకుండా రేవంత్ నియంతలా పరిపాలిస్తున్నారని ఆరోపించారు.

శ్రీరాంపూర్ : పోలీస్ స్టేషన్‌లో రఫీఖ్‌ఖాన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

తాండూర్: తాండూర్, మాదారం పోలీస్ స్టేషన్లలో బీఆర్ఎస్ నాయకులు

శ్రీరాంపూర్, డిసెంబర్ 4 : పెద్దపల్లిలో సీఎం సభ సందర్భంగా శ్రీరాంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. నస్పూర్ మున్సిపాలిటీ 17 వార్డు అధ్యక్షుడు ఎండీ రఫీఖ్‌ఖాన్‌ను పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా రఫీఖ్‌ఖాన్ మాట్లాడుతూ, ప్రజాపాలనంటూ అప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పెద్దపల్లిలో సమావేశం ఉంటే స్థానిక నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అక్రమ అరెస్ట్‌లు ఆపాలని డిమాండ్ చేశారు.

జైపూర్, డిసెంబర్ 4: రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను అరెస్టు చేసిన పోలీసులు జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌ను సైతం గోదావరిఖని ఇంటి నుంచి తీసుకువచ్చి జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయిన వారిలో జైపూర్ మండలానికి చెందిన తాజా మాజీ వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేశ్, సీనియర్ నాయకులు మేడి తిరుపతితోపాటు పలువురు నాయకులున్నారు.

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 4: సీఎం సభ సందర్భంగా సీసీసీ నస్పూర్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు హైమద్, బాకం నగేశ్, ముక్కెర వెంకటేశ్, కాటం రాజు, కుర్మిళ్ల మోహన్ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా తమనకు అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ భయం పట్టుకుందన్నారు. అరెస్ట్‌లతో ప్రజా వ్యతిరేకతను అడ్డుకోలేరని నాయకులు పేర్కొన్నారు.

తాండూర్, డిసెంబర్ 4 : సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో తాండూర్ మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ముందస్తు అరెస్ట్ చేసి తాండూర్, మాదారం పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంతలా వ్యవహరించడం దారుణమన్నారు. ఎన్ని కుట్రలు చేసినా తాము ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పెర్క రాజన్న, ఎలుక రాంచందర్, మాజీ సర్పంచ్ కిష్టఫర్, బోడ సతీశ్, చింటు, గాజుల శ్రీనివాస్, రేపాక రమేశ్, కుర్సింగ బాపురావు, సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు దాగాం రాజారాం, సాలిగామ సంతోష్ ఉన్నారు.

భీమారం, డిసెంబర్ 4 : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో గుడిమల్ల వెంకన్న, భూక్యా రాజ్‌కుమార్ నాయక్, చెవుల నరేశ్, పల్ల మహేశ్, తదితరులున్నారు.

కోటపల్లి, డిసెంబర్ 4 : సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటన నేపథ్యంలో కోటపల్లి మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్, కోటపల్లి మండల సోషల్ మీడియా నాయకులు ఆసంపల్లి సంపత్, నాయకులు కొట్టె వెంకటేశ్, ఆసంపల్లి అనిల్, సూతన్, గుగ్లోత్ బాపు నాయక్, కుమ్మరి సంపత్, దుర్గం రాజేందర్ ఉన్నారు.

హాజీపూర్, డిసెంబర్ 4 : తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని హాజీపూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్ అన్నారు. సీఎం రాకతో తమల్ని ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకరావడం సమంజసం కాదన్నారు. అరెస్టుల మీద చూపినంత శ్రద్ధ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై చూపడం లేదన్నారు. పరిపాలనలో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్, మాజీ జడ్పీ కో ఆప్షన్ నయీం పాషా, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రావ్, బీఆర్ఎస్ నాయకులు కిష్టయ్య తదితరులున్నారు.

చెక్కుల పంపిణీకే పరిమితమైన ప్రజాప్రతినిధులు

- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

చింతలమానేపల్లిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

చింతలమానేపల్లి, డిసెంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలతోపాటు, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులందరూ సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకే పరిమితమయ్యారని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే హరీశ్‌బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అతిథులుగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ బాబు మాట్లాడుతూ, గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని ఆరోపించారు. అంతకుముందు ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. కాగా, ప్రభుత్వం రైతు బంధు డబ్బులు ఎందుకు ఇస్తలేదని బాలాజీ అనుకోడకు చెందిన ఓ రైతు కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల ముందు నినాదాలు చేశాడు. మండలంలోని 78 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ మునావర్ షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నారాయణ్య, విశ్వనాథ్, నాయకులు ధోని శ్రీశైలం, ఎల్ములే మల్లయ్య, తుకారం, మురళి, సాయి, కిరణ్, నవీన్, భీమేశ్, భాద్రేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బెజ్జూర్, డిసెంబర్ 4 : మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ బుధవారం పంపిణీ చేశారు. ఇక్కడ తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో గౌరిశంకర్, ఆర్ఐ, నాయకులున్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

హాజీపూర్, డిసెంబర్ 4 : సబ్బపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన పూస్కూరి వరప్రసాద్‌రావ్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను బుధవారం అందజేశారు. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు న్నారు.

ఉపాధి హామీపై సమావేశం

వేమనపల్లి, డిసెంబరు 4 : వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. నర్సరీల్లో మొక్కలను పెంచాలని, ఉపాధి హామీలో కొత్త పనులను గుర్తించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ ఏపీవో సత్యప్రసాద్, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా చేయాలి

తాండూర్, డిసెంబర్ 4 : పంచాయతీ పరిధిలో ప్రతిరోజూ పారిశుధ్య పనులు సక్రమంగా చేయాలని ఎంపీవో అనిల్ కుమార్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ద్వారకాపూర్ పంచాయతీని బుధవారం ఎంపీవో సందర్శించారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఇక్కడ కార్యదర్శి కార్తీక్‌రాజు, సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలి

కౌటాల, డిసెంబర్ 4: విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకుంటే సరఫరా కట్ చేస్తామని విద్యుత్ అధికారులు హెచ్చరిస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలో కాగజ్‌నగర్ ఏఏవో రాజమల్లు ఆధ్వర్యంలో సిబ్బంది బకాయిలు పెరిగిన వారి వద్దకు వెళ్లి బకాయిలు వసూలు చేశారు. భారీగా బకాయిలు పడ్డ వారి విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. ఆయన వెంట ఫోర్‌మెన్ నర్సింగరావు, ఎల్ఐ మాధవ్, ఎమ్మెల్యేలు లక్ష్మణ్, సుధాకర్, సిబ్బంది సుధాకర్, పెంటులున్నారు.

విద్యార్థులకు బెడ్‌షీట్స్ పంపిణీ

కాగజ్‌నగర్, డిసెంబర్ 4: కాగజ్‌నగర్ మండలంలోని బలగలలోని మైనార్టీ విద్యాలయం బాయ్స్-2లో బుధవారం ఎస్ఐ సందీప్ విద్యార్థులకు బెడ్‌షీట్స్, టవల్స్ అందించారు. అనంతరం విద్యార్థులకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ షగుప్త ఫిర్దోస్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక

నస్పూర్, డిసెంబర్ 4 : మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎండీ అసద్ హర్యానాలో జరగనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. డీఈవో యాదయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బాబురావు, ప్రిన్సిపాల్ బుచ్చన్న, పీడీ సుదీప్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

మధ్యాహ్న భోజనం నిర్వహణ సక్రమంగా ఉండాలి

రెబ్బెన, డిసెంబర్ 4: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ సక్రమంగా ఉండాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాధికారి యాదయ్య సూచించారు. బుధవారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నాస్ 2024 టెస్ట్ నిర్వహణ తీరు పరిశీలనలో భాగంగా గంగాపూర్ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం నిర్వహణ బియ్యం, సరుకులు పరిశీలించారు. పిల్లలకు వంట చేసే సమయంలో పరిశుభ్రత పాటించాలని డీఈవో సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రవిప్రసాద్, లతీఫ్ ఉన్నారు

వైభవంగా అరట్టు ఉత్సవం

అరట్టు కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 4: నస్పూర్ సీతారాంపల్లి సమీప గోదావరి నదిలో అయ్యప్ప స్వాముల అరట్టు ఉత్సవం వైభవంగా జరిగింది. భక్తులంతా గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి, అరట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వెల్మరెడ్డి శివారెడ్డి మాట్లాడుతూ, ఈనెల 5న మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌కే-6 కొత్తరోడ్ శ్రీహరి హరపుత్ర అయ్యప్పస్వామి మహాపడి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు కొండ శ్రీనివాస్, బండారు రాజేశం, కాపు శ్రీనివాస్, మూల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ విజేత చెన్నూర్



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న రాజిరెడ్డి, ఎంపీడీవో, నాయకులు

కోటపల్లి, డిసెంబర్ 4 : కోటపల్లి మండలంలోని కొండంపేట గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో చెన్నూర్ పట్టణానికి చెందిన ప్రశాంత్ టీం మొదటి బహుమతి సాధించగా, ఆధిత్య జట్టు కొండంపేట ద్వితీయ స్థానం సాధించింది. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.20 వేల నగదు షీల్డు, ద్వితీయ బహుమతి గెలుచుకున్న జట్టుకు రూ.10 నగదు, షీల్డును మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ నీల మనోహర్, నాయకులు నీల వెంకన్న, ఆరె వెంకటి, కందుగుల పోచం, బోగె భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నాసా పరీక్ష

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 4: జిల్లాలో నిర్వహించిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షా విధానాన్ని పరిశీలించారు. ఇక్క పరీక్షల కన్వీనర్ ఉదయ్‌బాబు, అధికారులున్నారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారమివ్వాలి

దహెగాం రావులపల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

దహెగాం, డిసెంబర్ 4: గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్ఐ కందూరి రాజు అన్నారు. మండలంలోని రావులపల్లిలో స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి సోమవారం సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మావోయిస్తు వారోత్సవాలు ఉన్నందున మావోలు వస్తే వారికి సహకరించవద్దని సూచించారు. అట్లాంటి వ్యక్తులు వచ్చినట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారమివ్వాలని పేర్కొన్నారు.

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

ఇందారం ఓపెన్‌కాస్టు గని పని స్థలాలను పరిశీలిస్తున్న డైరెక్టర్ పీవీ

జైపూర్, డిసెంబర్ 4: నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారం ఓపెన్‌కాస్టు గనిని శ్రీరాంపూర్ జీఎం సూర్యనారాయణతో కలిసి సందర్శించారు. 2024-25 ఆర్థిక లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఇందారం ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, మేనేజర్ రవికుమార్, ఇంజినీర్ రామకృష్ణ, రక్షణ అధికారి సతీశ్, శ్రీరాంపూర్ సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో రాణించాలి

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 4: క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని ఏసీఎంవో పుర్క ఉద్ధవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ స్పోర్ట్స్ పాఠశాలలో నిర్వహించిన 71వ సీనియర్ కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక పోటీలకు ఏసీఎంవో పుర్క ఉద్ధవ్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య జీసీడీవో శకుంతల, హెడ్‌మాస్టర్ జంగు, వార్డెన్ సాయిబాబా, సీఆర్పీ రవీందర్, కబడ్డీ జిల్లా ఇన్‌చార్జి ఆత్రం ధర్మారావు, జాయింట్ సెక్రెటరీ ఆత్రం లింగారావు, రాకేశ్, లక్ష్మి, జయ, హ్యాండ్‌బాల్ కోచ్ అరవింద్, కబడ్డీ కోచ్ చంద్రశేఖర్, సోమేశ్, సెడ్మా రావు, క్రీడాకారులున్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 4: మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. 211 మంది లబ్ధిదారులకు రూ.2,11,24,476, 193 మందికి సీఎంఆర్ఎఫ్ సహాయనిధి కింద రూ.63,16,000 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాసిరకంగా రహదారి మరమ్మతు పనులు

రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు

కెరమెరి, డిసెంబర్ 4: ప్రధాన రహదారి మరమ్మతు పనుల్లో నాణ్యత పాటించకుండా నామమాత్రంగా ప